

21న పల్స్ పోలియో

ప్రజాశక్తి - కడప అర్బన్ : ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 21న పల్స్ పోలియో కార్యక్రమం జిల్లాలో నిర్వహిస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నాగ రాజు పేర్కొన్నారు. గురువారం పల్స్ పోలియో, ఆర్‌సిహెచ్ 2.0, జెండర్ బెస్ వైలెన్స్, స్క్రబ్ టైఫస్ వ్యాధిపై జిల్లాలోని ప్రాథమిక, పట్టణ ఆరోగ్య కేంద్రాల వైద్యాధి కారులకు జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ నాగరాజు మాట్లాడుతూ 'పల్స్ పోలియో' 0-5 సంవత్సరాల పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలని పేర్కొన్నారు. వివియం, రిపోర్టింగ్ ఫార్మేట్స్, పల్స్ పోలియోని విజయవంతం చేయాలని జిల్లా వ్యాధి నిరోధక టీకాలాధికారి డాక్టర్ ఉమామహేశ్వర కుమార్, వైద్యాధికారులకు సూచించారు. స్క్రబ్ టైపస్ వ్యాధిపై ఎంఎల్‌హెచ్‌పిలు, ఆశా, ఎఎన్ఎంల ద్వారా ప్రజలలో అవగాహన కల్పించాలని ఆదేశించారు. సమావేశంలో డాక్టర్ రవి, డాక్టర్ వెంకట చంద్రారెడ్డి, భారతి, ప్రోగ్రాం ఆఫీసర్స్, ప్రాథమిక, పట్టణ ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు పాల్గొన్నారు.

సామాజిక అడవుల పెంపకానికి గ్రహణం



- 4 నెలలుగా నరేగా నిధుల కొరత - రూ.83 లక్షలు పెండింగ్
- 200 మంది కూలీల నిరీక్షణ

ప్రజాశక్తి-కడప ప్రతినిధి

జిల్లాలోని సామాజిక అడవుల పెంపకానికి గ్రహణం పట్టింది. ప్రభుత్వం 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను 33 లక్షల మొక్కల పెంపకానికి లక్ష్యంగా నిర్దేశించింది. కేంద్ర ప్రభుత్వ పరిధిలోని జాతీయ ఉపాధి హామీ చట్టం, కంపా నిధులను కేటాయించింది. 2026 మార్చి నాటికి 33 లక్షల మొక్కల పెంపకం లక్ష్యాన్ని పూర్తి చేయాల్సి ఉంది. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఈ ఏడాది ఆగస్టు నుంచి డిసెంబర్ వరకు 83 లక్షల మేర ఉపాధి హామీ నిధులను విడుదల విడుదల చేయడంలో మీనమేషాలు లెక్కిస్తోంది. మద్దిమడుగు ప్లాంటేషన్‌లో 2.5 లక్షలు ప్లాంటేషన్‌లో 2.5 లక్షలు కమలాపురం ప్లాంటేషన్‌లో 1.25 లక్షలు ప్రొద్దుటూరు ప్లాంటేషన్లు 4.74 లక్షలు జమ్మలమడుగు ప్లాంటేషన్లు 2.74 లక్షలు వేంపల్లి ప్లాంటేషన్‌లో 4.5 లక్షలు పెంపకం పనులకు నిధులు కొరత తలెత్తింది. ఈ లెక్కన జిల్లాలోని ఏడు నర్సరీలలో 17.42 లక్షల మొక్కల పెంపకానికి గాను 15 లక్షల మొక్కల పంపిణీ నిలిచిపోయింది. చిన్న సంచులలోని మొక్కలను పెద్ద సంచుల్లోకి మార్పిడి చేయడం, వాటిని అవసరమైన ప్రాంతాలకు తరలించడం సమస్యాత్మకంగా మారింది. ప్రతి నర్సరీలో పనిచేసే 200 మంది ఉపాధి కూలీలకు రూ.8 లక్షల మేర వేజెస్ చెల్లించకపోవడంతో కూలీలు ముందుకు రాని పరిస్థితి నెలకొంది. రూ.75 లక్షల మెటీరియల్ కాంపౌండ్ నిధులు విడుదల చేయడంలో తాత్సారం ప్లాంటేషన్ పాలిట శాపంగా మారిందననే వాదన వినిపిస్తోంది.ప్రభుత్వం 2004 నాటికి 50 వాతం గ్రీనరీ పెంచాలనే లక్ష్యానికి విఘాతం కలిగే అవకాశం కనిపిస్తుందనే వాదన వినిపిస్తోంది. కేంద్ర ప్రభుత్వ పరిధిలోని కంపా పథకం కింద రూ.22 లక్షలతో కూడిన ప్లాంటేషన్ పనులకు సిబ్బంది జీతభత్యాలు పోను రూ.12 లక్షలతో పనులు చేపట్టాల్సిన పరిస్థితి నెలకొంది. 2026-27 ఆర్థిక సంవత్సరానికి 66 లక్షల ప్లాంటేషన్ చేపట్టాలని లక్ష్యంపై ఆందోళన నెలకొంది. ప్రభుత్వం స్పందించి నరేగా నిధులను విడుదల చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందనే వాదన పెద్ద ఎత్తున వినిపిస్తోంది.

రేపు కడపకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి రాక

ప్రజాశక్తి - కడప అర్బన్

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు ఈనెల 6న జిల్లాలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేసే ప్రాంతంలో పర్యటిస్తారని సిపిఎం జిల్లా కడప కార్యదర్శి జి.చంద్రశేఖర్ తెలిపారు. గురువారం నగరంలోని సిపిఎం జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు కేవలం శంకుస్థాపనలకు మాత్రమే పరిమితమైందని, దాని నిర్మాణం చేపట్టడానికి పాలక పార్టీలు సరైన శ్రద్ధ పెట్టడం లేదని విమర్శించారు. ముగ్గురు ముఖ్యమంత్రులు నాలుగు సార్లు శంకుస్థాపన చేసినా నేటికి ఉక్కు పరిశ్రమ పనులు ప్రారంభం కాలేదన్నారు. రాష్ట్ర విభజన సందర్భంగా పార్లమెంట్లో విభజన హామీల అమల్లో భాగంగా ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీని అమలు చేయకపోవడం అన్యాయమన్నారు. ఉక్కు పరిశ్రమ నిర్మించి ఉంటే జిల్లాలో లక్ష మందికి పరోక్షంగా, 25 వేల మందికి ప్రత్యక్షంగా ఉపాధి కల్పించి ఉంటే కడప జిల్లా పారిశ్రామికంగా పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందే అవకాశం ఉందన్నారు. కడప జిల్లాలో వ్యవసాయం, పరిశ్రమలు అభివృద్ధికి నోచుకోక యువత ఉపాధి లేక ఇతర రాష్ట్రాలకు, దేశాలకు వలస వెళ్లే పరిస్థితి నేటికీ కొనసాగుతుందని చెప్పారు. ఇలాంటి పరిస్థితి నుంచి గట్టెక్కాలంటే జిల్లాలో పారిశ్రామికంగా పెద్ద ఎత్తున అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందన్నారు. రాయలసీమ ప్రాంతంలో రోజురోజుకు ఉపాధి అవకాశాలు కనుమరుగైపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఉక్కు పరిశ్రమ పరిశీలన కోసం సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు పర్యటనను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు రామమోహన్, మనోహర్ పాల్గొన్నారు.

వీరపునాయునిపల్లెలో ఎన్ఎస్ఎస్ క్యాంపు

ప్రజాశక్తి - కమలాపురం/వీరపునాయునిపల్లె



ఆలయ పరిసరాలను శుభ్రం చేస్తున్న విద్యార్థులు

మండలంలోని ఎర్రమలపల్లెలో చెన్నకేశవ స్వామి దేవస్థానం, విఆర్ఎస్ డిగ్రీ కళాశాలల్లో జాతీయ సేవా పథకం విభాగం-వన్ కో-ఆర్డినేటర్ ఆర్ వేమనరసింహారెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్ నిర్వహించారు. వారం రోజులపాటు నిర్వహించే కార్యక్రమం రోజూ ఒకొక్క రకమైన కార్యక్రమం నిర్వహిస్తామని కో-ఆర్డినేటర్ పేర్కొన్నారు. ఇకార్యక్రమాన్ని ప్రిన్సిపల్ వి.సుధీర్ ప్రారంభించి జాతీయ సేవా పథకం ప్రాధాన్యత గురించి విద్యార్థులకు తెలియజేశారు. కార్యక్రమంలో భాగంగా చెన్నకేశవ స్వామి దేవస్థానంలో ఉన్న చెత్తను, కలుపు మొక్కలను తొలగించి ఆలయాన్ని పరిశుభ్రపరిచారు. ఆలయ పరిసర ప్రాంతాలు శుభ్రపరిచినందుకు గ్రామస్తులు సంతోషాన్ని వ్యక్తపరిచారు. స్పెషల్ క్యాంపులో పాల్గొన్న విద్యార్థులకు భోజన వసతి కల్పించినట్లు ప్రిన్సిపల్ సుధీర్ తెలియజేశారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఉద్యాపకులు పాల్గొన్నారు.

నేడు అర్జున్ ఆస్పత్రికి అపోలో డాక్టర్ రాక

ప్రజాశక్తి - కడప అర్బన్ : నగరంలోని నెహ్రూ పార్క్‌లోని అర్జున్ హాస్పిటల్‌కు చెన్నైకి చెందిన అపోలో కన్సల్టెంట్ హెపటాలజీ, లివర్ ఫిజీషియన్ డాక్టర్ యువి.యు. వంశీధర్ రెడ్డి ఈనెల 5న రానున్నట్లు డాక్టర్ అర్జున్ అవ్వారు ఒక ప్రకటనలో తెలిపారు. కామెర్లు, సిర్రోసిస్, ఫ్యాటీ లివర్, దీర్ఘకాలంగా తీవ్రమైన కాలేయం వైఫల్యం, ఆల్కహాల్, కాలేయ వ్యాధులు, హెపటైటిస్ బి.సి, ఆటో ఇమ్యున్ కాలేయ వ్యాధులు, గర్భిణీల్లో, చిన్నపిల్లలలో కాలేయ వ్యాధులు, హెపటోసెల్యులార్ కార్సినోమా, కాలేయ మార్పిడి వంటి వ్యాధులపై చికిత్సలు అందిస్తారన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిత్తాశయ వ్యాధులు ఉన్నవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1:30 గంటల వరకు డాక్టర్ అందుబాటులో ఉంటారని తెలిపారు.

మహిళల రక్షణ కోసమే శక్తి యాప్

ప్రజాశక్తి - చింతకొమ్మ దిన్నె : మహిళల రక్షణ కోసమే ప్రభుత్వం మహిళ శక్తి యాప్‌ను ప్రవేశపెట్టిందని సిఐ బాలమద్దిలేటి పేర్కొన్నారు. గురువారం మహిళలు, విద్యార్థినులకు పాఠశాలలు, కళాశాలలు, వర్కింగ్ ఉమెన్స్ హాస్టళ్లల్లో, మహిళలు ఉద్యోగం చేసే కంపెనీల్లో మహిళా భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ శక్తి యాప్ మహిళలు, బాలికల రక్షణకు అత్యవసర పరిస్థితులలో ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. అనంతరం శక్తి యాప్ ప్రాముఖ్యత, దానిని ఎలా ఉపయోగించాలనే దానిపై కొప్పర్తి పారిశ్రామిక వాడలోని టెక్సానా కంపెనీలో వివిధ ఉద్యోగాలు చేస్తున్న మహిళలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఏదైనా అపాయం లేదా అనుకోని ఘటన జరిగి ప్రమాదంలో ఉన్నపుడు 'శక్తి' యాప్ ద్వారా తక్షణ సాయం పొందవచ్చున్నారు. డయల్ 112 నెంబర్‌కు కాల్ చేసిన కేవలం 10 నిమిషాల్లో మీ చెంతకు పోలీసులు చేరుకొని సమస్య పరిష్కరించే దిశగా చర్యలు చేపడతారని చెప్పారు. మహిళలు, చిన్నారులపై జరిగే నేరాలు, సైబర్ మోసాల గురించి వివరించారు. ప్రతి మహిళా తమ భద్రత కోసం ప్రభుత్వ కల్పించిన చట్టాల గురించి తెలియజేశారు.

అనధికార లే అవుట్‌లో బౌండరీ రాళ్లు తొలగింపు

ప్రజాశక్తి- గోపవరం : బద్వేల్ మున్సి పాలిటీలోని అనధికారక లే అవుట్‌ల క్రమబద్ధీకరణ పథకం2020 (ఎల్ఆర్ఎస్)లో భాగంగా పురపాలక పరిధిలోని మడకల వారిపల్లె రెవెన్యూ గ్రామంలోని సర్వే నంబర్ 887 ప్రాంతాన్ని మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి, టిపిబిఒ నరసయ్య కలిసి గురువారం పరిశీలించారు. ఈ లేఔట్‌లో ఇప్పటి వరకు ఒక్క ప్లాట్ కూడా రెగ్యులరైజేషన్ కోసం దరఖాస్తు చేయనందున, అధికార యంత్రాంగం చర్యలకు ప్రస్తుత పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని అక్కడ ఏర్పాటు చేసిన బౌండరీ స్టోన్స్, కాంపౌండ్ గోడలను తొలంగాచారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ బద్వేల్ పురపాలక సంఘ పరిధిలో మొత్తం 16 అనధికారిక లేఔట్‌లు ఉన్నాయని, ఆ లేఔట్‌లలోని అన్ని ప్లాట్ యజమానులు, వ్యక్తిగత ప్లాట్ హోల్డర్లు దరఖాస్తు చేసుకుని లబ్ధి పొందవచ్చని స్పష్టం చేశారు. జనవరి 23, లోపల దరఖాస్తులు చేసుకోవాలన్నారు.



జెసిబి సాయంతో బౌండరీ రాళ్లను తొలగిస్తున్న సిబ్బంది

పిల్లల పట్ల ప్రేమగా వ్యవహరించాలి

ప్రజాశక్తి - కడప : శిశు సంరక్షణా కేంద్రాల పిల్లల పట్ల బాధ్యతగా, ప్రేమ, సేవా దృక్పథంతో వ్యవహరించాలని ఐసిడిఎస్ పీడీ పి. రమాదేవి నిర్వాహకులకు సూచించారు.గురువారం కలెక్టరేట్ డి.బ్లాక్ లోని మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ, జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలోని డిస్ట్రిక్ రిసోర్స్ సెంటర్ ఫర్ చిల్డ్రన్‌లో పిల్లలకు సంబంధించిన చట్టాలు, శిశు సంరక్షణ సంస్థలలో కనీస సంరక్షణ ప్రమాణాలు రక్షణ నిర్వహించడంపై చైల్డ్ కేర్ ఇన్‌స్టిట్యూషన్ నిర్వాహకులకు, సిబ్బందికి శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బాలల సంరక్షణ కేంద్రాలలో ఉంటున్న పిల్లలు తల్లిదండ్రులు కోల్పోయి, కుటుంబ బాంధవ్యాలకు దూరమై ఉన్న పిల్లలు ఎక్కువగా ఉంటారని వారి పట్ల ప్రేమగా వ్యవహరించాలని సూచించారు. అప్పుడే వారు మానసికంగా దగ్గరయి సమస్యలన్నీ పంచుకుంటారని తెలియజేశారు. మానసిక వైద్యులు డాక్టర్ వెంకటరాముడు మాట్లాడుతూ బాలల సంరక్షణ కేంద్రాలకు పిల్లలు ఎక్కువగా వివిధ రకాల పరిస్థితుల ప్రభావాలకు గురై, భావోద్వేగాల సమస్యకు గురి అయినటువంటి పిల్లలు వస్తారని అలాంటి వారిని గుర్తించి వారిలో పరిపక్వత తీసుకురావచ్చన్నారు. కార్యక్రమంలో రవి ప్రకాష్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతిభావంతులకు బంగారు పతకం

ప్రజాశక్తి - కడప అర్బన్

యోగి వేమన విశ్వవిద్యాలయంలోని ఎంఎస్‌సి జెనెటిక్స్ అండ్ జెనోమిక్స్ విభాగంలో ప్రతిభావంతులకు బంగారు పతకం ఇవ్వడానికి ఆ శాఖ అధ్యాపకులు ముందుకు వచ్చి ఉదారతను చాటారు. ప్రతి ఏటా జెనెటిక్స్ అండ్ జీనోమిక్స్ పీజీ కోర్సులో అత్యున్నత ర్యాంక్ పొందిన విద్యార్థికి బంగారు పతకం ప్రదానం చేసేందుకు అవసరమైన రూ. 1,25 లక్షలు విశ్వవిద్యాలయానికి అందించారు. ఈ మొత్తం ద్వారా వచ్చే వడ్డీని బంగారు పతకానికి వెచ్చించాలని కోరారు. ఈ మేరకు నిధులు ఇచ్చిన ఆ శాఖ అధ్యాపకులు విసి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ సమక్షంలో రిజిస్ట్రార్ పద్మ, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ ప్రొఫెసర్ కె ఎస్ వి కృష్ణారావుతో కలిసి ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. ఈ సందర్భంగా అధ్యాపకులను వి.సి. అభినందించారు.

స్కౌట్స్అండ్ గైడ్స్‌కు అభినందనలు

ప్రజాశక్తి- కడప అర్బన్

నవంబర్ 23 నుంచి 29 వరకు ఉత్తర ప్రదేశ్ రాష్ట్ర వేదికగా భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉత్తర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి యోగి ఆదిత్యనాథ్ అధ్యక్షతన నిర్వహించిన 19వ జాతీయ స్థాయి జాంబోరీకు కడప జిల్లా నుంచి జిల్లా కంటిన్జెంట్ లీడర్ ఖాదర్ బాషా, చంద్రావతి ఆధ్వర్యంలో 50 మంది హాజరయ్యారు. స్టేట్ఎక్స్‌పో అడ్వెంచర్ , ఎత్నిక్ షో క్యాంప్ క్రాఫ్ట్, స్టేట్ డేలో చక్కటి ప్రతిభ కనబర్చారు. దేశ స్థాయిలో జరిగిన పేజెంట్ షో కడప అన్నమాచార్య కళాశాల రెంజర్లు కోమందురు పవిత్ర, సుమన సుజ వివిధ వేషధారుల్లో అతిథులను ఆకట్టుకుని ఉత్తమ పురస్కారం అందుకున్నారని జిల్లా విద్యా శాఖ అధికారి శంషుద్దీన్ అభినందనలు తెలిపారు. భవిష్యత్‌లో మరెన్నో ఇలాంటి కార్యక్రమాల లో పాల్గొని ఇంకా మంచి పురస్కారాలు అందుకోవాలని డీ.ఈ.ఓ తెలిపారు. కార్యక్రమంలో జిల్లా, జాయింట్ సెక్రటరీ వెంకట సుబ్బయ్య, స్కౌట్ మాస్టర్ అహమ్మద్ సగినాల, జగదీష్, అమర్నాథ్ బాబు, రాజేష్, చంద్ర శేఖర్ రెడ్డి, జీ.సి చంద్రావతి, పావని పాల్గొన్నారు.

కలసపాడు ఎస్ఐ తిమోతి బదిలీ

ప్రజాశక్తి -కలసపాడు

స్థానిక ఎస్ఐ ఎల్.తిమోతి బదిలీలో భాగంగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పులివెందులకు బదిలీ అయ్యారు. అక్కడ పనిచేస్తున్న ఎస్క్మి సుభాన్ కలసపాడుకు బదిలీ అయ్యారు. నెలలుగా కలసపాడు విధులు నిర్వహించిన ఎస్ఐ తిమోతి పార్టీలకతీతంగా పనిచేసి, ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ అందరికి మన్నలను పొందారు.

విద్యతోనే సామాజిక అసమానతలు దూరం

ప్రజాశక్తి- వల్లూరు : విద్యతోనే సామాజిక అసమానతలు దూరం అవుతాయని ఎస్ఐ పెద్ద ఓబన్న అన్నారు. గురువారం మండల సమాఖ్య కార్యాలయంలో జెండర్ సోషల్ యాక్షన్ కమిటీ సభ్యులకు రెండు రోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ లింగ సమానత్వం ఆవశ్యకతను తెలియజేశారు. ఆడ మగ అనే తేడా లేకుండా పిల్లలందరినీ చదివించాలని విద్యా ద్వారానే ఆర్థిక సామాజిక అసమానతలు దూరమ వుతాయని సూచించారు మహిళా రక్షణ కోసం ఉన్న పోలీస్ హెల్ప్ లైన్ నెంబర్ లైన్ జనరల్ సమస్యలపై సభ్యులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎపిఎం యామిని పూర్ణిమ, అంగన్వాడీ సూపర్‌వైజర్లు, సిసిలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్ఐ పెద్ద ఓబన్న

నూతన పరిశ్రమలు, ఆధునిక వ్యవసాయంలో

పెట్టుబడులను ప్రోత్సహించాలి : కలెక్టర్

ప్రజాశక్తి - కడప



మాట్లాడుతున్న కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి


నూతన పరిశ్రమల స్థాపన, వ్యవసాయంలో అధునాతన సాంకేతికతను అవసరమైన పెట్టుబడుల కోసం రైతులకు రుణ సహకారం అందించాలని కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి బ్యాంకు అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో కలెక్టర్ అధ్యక్షతన డిసిసి, డిఎల్ఆర్‌సి బ్యాంకర్ల సమావేశం నిర్వహించారు. జిల్లాలోని అన్ని బ్యాంకులకు నిర్దేశించిన పలురకాల రుణ లక్ష్యాలు, సాధించిన ప్రగతిని ఆయా బ్యాంకుల ప్రతినిధులతో కలెక్టర్ సమీక్షించారు .ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రుణాలు అందించడంలో సెప్టెంబర్‌కుగాను వైఎస్ఆర్ జిల్లా పురోగమనంలో కొనసాగుతున్నందుకు బ్యాంకర్లను అభినందించారు. బ్యాంకర్లు సమర్థవంతంగా పని చేస్తేనే ఆర్థిక వ్యవస్థ మరింత ధృడంగా ఉంటుందని చెప్పారు. జిల్లాలో పేదరిక నిర్మూలన, మహిళా అభివృద్ధి, సాధికారిత పొదుపు సంఘాల బలోపేతంలోనే సాధ్యం అవుతుందన్నారు. డిఆర్‌డిఏ, మెప్మా శాఖల అధికారులు స్వయం సహాయక సంఘాల్లో ఆసక్తిని, బిజినెస్ స్కిల్స్‌ను అభివృద్ధి చేయాలన్నారు. అందుకోసం బ్యాంకర్లు పొదుపు సంఘాల మహిళలకు రుణాలు అందించి, ఆర్థిక చేయూతనిచ్చి జిల్లాను ఆకాంక్ష జిల్లా లక్ష్య సాధనలో బ్యాంకర్లు భాగస్వామ్యం కావాలన్నారు. సేంద్రియ సాగుబడిలో పండించిన పంట దిగుబడులకు మంచి ఆదరణ లభిస్తుందని ఆయన అభిప్రాయ పడ్డారు. అర్హులైన యువ పారిశ్రామిక వేత్తలు, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు లబ్ధి చేకూర్చేలా రుణ సదుపాయాలు కల్పించాలన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'స్టాండప్ ఇండియా', ముద్ర, గ్రామీణ ఖాదీబోర్డు వంటి ప్రభుత్వ పథకాలతో పాటు. పంట రుణాలు, విద్యా రుణాలను లక్ష్యం మేరకు పూర్తి చేయాలన్నారు. సైబర్ క్రైమ్ నేపథ్యంలో అధిక మొత్తంలో అనుకోకుండా అనుమానాస్పద లావాదేవీలు ఏవైనా జరుగుతున్నాయని గుర్తించినట్లయితే అలాంటి లావాదేవీలపై దృష్టి సారించాలన్నారు. కార్యక్రమంలో ముందుగా జిల్లా లీడ్ బ్యాంకు చీఫ్ మేనేజర్ జనార్ధనం సమావేశానికి సంబంధించిన అజెండా, వివరాలను, రుణాల ప్రగతిని ఆయా శాఖల అధికారులు కలెక్టర్‌కి వివరించారు సమావేశంలో రీజర్వ్ బ్యాంక్ ఎల్‌డిఒ, రాజేష్ కుమార్ కుంద్, యూబిఐ ఎజిఎం లక్ష్మీ తులసి, ఎపిజిబి ఎజిఎం శ్రీనివాస ప్రసాద్, కెడిసిసి సిఇఒ రాజమ్మ, ఎస్‌బిఐ చీఫ్ మేనేజర్ శ్రీకిరణ్, డిఆర్‌డిఏ, మెప్మా పిడీలు రాజ్యలక్ష్మి, కిరణ్ కుమార్, పరిశ్రమల శాఖ జీఎం చాంద్ బాషా, వ్యవసాయ శాఖ జిల్లా అధికారి చంద్రా నాయక్, ఉద్యాన శాఖ జిల్లా అధికారి సతీష్ కుమార్, అనుబంధ శాఖల అధికారులు, వివిధ బ్యాంకుల ప్రతినిధులు పాల్గొన్నారు.

మేయర్ ఎన్నికకు నోటిఫికేషన్

ప్రజాశక్తి-కడప ప్రతినిధి

కడప కార్పొరేషన్ మేయర్ ఎన్నికలకు రంగం సిద్ధమైంది. రాష్ట్ర ఎన్నికల కమిషన్ గురువారం రాత్రి ఆదేశాలు జారీ చేసింది. రాజ్యాంగంలోని 910 ఆర్టికల్స్, 243 కె243 జడ్ఎ షెడ్యూల్, మున్సిపల్ కార్పొరేషన్ యాక్ట్ 1995లోని రూల్ నెంబర్ 3 ప్రకారం మేయర్ పదవికి ఎన్నిక నిర్వహించాల్సిన అనివార్యతను వివరించింది. ఈ నెల 7వ తేదీ లోపు కార్పొరేషన్ పరిధిలోని కార్పొరేటర్లు, ఎక్స్అఫీషియో నెంబర్లకు మేయర్ ఎన్నికకు సంబంధించిన సమాచారాన్ని అందజేయాలని ఆదేశించింది. అనంతరం కార్పొరేటర్లు, కో-ఆప్షన్ సభ్యులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించాలని ఆదేశించింది. అనంతరం కలెక్టర్ లేదా జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో మేయర్ ఎన్నిక నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసింది. దీనిపై కమిషనర్‌ను సంప్రదించగా సంబంధించిన కసరత్తు చేపడుతున్నామని పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే సురేష్ బాబు సంప్రదించగా మేయర్ తొలగింపునకు సంబంధించిన కేసు హైకోర్టు పరిధిలో ఉందన్నారు. ప్రభుత్వం హైకోర్టుకు కౌంటర్ వేయకుండా ముందుకు వెళ్లడంపై పార్టీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని పేర్కొనడం గమనార్హం.

వైభవంగా కోదండ రాముడి పౌర్ణమి కల్యాణం



ప్రజాశక్తి.- ఒంటిమిట్ట : ప్రసిద్ధ చారిత్రక పుణ్యక్షేత్రమైన ఒంటిమిట్ట శ్రీ కోదండ రామ స్వామి ఆలయంలో పౌర్ణమి సంద ర్భంగా స్వామివారికి కల్యాణం అత్యంత వైభవోపేతంగా, భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ ప్రాంగణం మంగళ వాయి ద్యాలతో, వేద మంత్రోచ్చారణలతో మారుమోగింది. వేద పండితుల ఆశీర్వాదంతో అర్చకులు పవన్, శ్రావణ్ శాస్త్రోక్త పద్ధతిలో సీతారాముల కల్యాణ క్రతువును నిర్వహించారు. ప్రథమంగా పుణ్యాహవచనం, గణపతి పూజ, నవగ్రహ పూజలు నిర్వహించి అనంతరం మంగళసూత్ర ధారణ, జీలకర్ర-బెల్లం ఘట్టం, తళంబ్రాల ఘట్టం వంటి ఘట్టాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. తెల్లని పట్టు వస్త్రాలతో, ధగధగలాడే ఆభరణాలతో శోభిల్లుతున్న కోదండసీతామాతల అలంకరణ అందరి మనసులను ఆహ్లాదపరిచింది. కళ్యాణం అనంతరం స్వామివారికి మహా మంగళ హారతి, ప్రత్యేక అర్చనలు, నైవేద్య సమర్పణలు నిర్వహించారు. కార్యక్రమంలో టెంపుల్ ఇన్‌స్పెక్టర్ నవీన్‌తో పాటు టిటిడి అధికారులు, ఆలయ సిబ్బంది, స్థానిక ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పార్లమెంట్‌లో చట్ట సవరణకు కృషి : 'రూట'

ప్రజాశక్తి కడప అర్బన్



మంత్రికి వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

ఇన్ సర్వీస్ టీచర్లకు టెట్ పరీక్ష మినహాయింపు కోసం పార్లమెంట్‌లో చట్ట సరవణకు కృషి చేయాలని రాష్ట్ర ఉర్దూ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్ జానీ బాష, నంద్యాల జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి దస్తగిరి బాషా చట్టం, న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖల మంత్రి ఎన్.ఎం.డి ఫారూఖ్‌ను కోరారు. గురువారం వారు నంద్యాల పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2003 డిఎస్‌సి ఉపాధ్యాయులురెండు దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న ఒపిఎస్‌ను వెంటనే అమలు చేయాలని కోరారు. మూడు, నాలుగు, ఐదు తరగతుల ఉర్దూ విద్యార్థులకు బైలింగ్వల్ వర్క్ బుక్కులు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.

స్మార్ట్ కిచెన్ పనులు పరిశీలన

ప్రజాశక్తి - కడప అర్బన్ : కడప నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్. మనోజ్ రెడ్డి గురువారం మున్సిపల్ మెయిన్ స్కూల్‌లోని స్మార్ట్ కిచెన్‌ను సందర్శించారు. పర్యటన సందర్భంగా కమిషనర్ వంటగది సమగ్రంగా పరిశీలించారు. అక్కడి పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టిపెట్టారు. కిచెన్‌ను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా, శానిటేషన్ ప్రమాణాలకు అనుగుణంగా ఉంచాలని సిబ్బందికి సూచనలు ఇచ్చారు. నగరపాలక సంస్థ పాఠశాలల్లో విద్యా ర్థులకు అందించే భోజన నాణ్యతను మరింత మెరుగుపరిచే దిశగా చర్యలు కొనసాగుతాయని కమిషనర్ తెలిపారు. **కలసపాడు :** మండలంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో గురువారంవారం బద్వేల్ ఆర్‌డిఒ చంద్రమోహన్ సెంట్రల్ కిచెన్ పనులను పరిశీలించారు. త్వరితగతిన నిర్మాణ పనులు పూర్తిచేయాలని నిర్వాహకులను ఆదేశించారు. ఆయన వెంట తహశీల్దార్ మధురవాణి, డిప్యూటీ తహశీల్దార్ మోహనరాజు, ఆర్ఐ సింధుజ, విఆర్ఒ విజయరామిరెడ్డి, ఎంఇఒ ప్రేమ్ సాగర్, మస్తాన్‌వలి, హెచ్ఎం రమణయ్య, ఇంజినీరింగ్ అసిస్టెంట్ మేఘన ఉన్నారు

నష్టపోయిన దళితులను ఆదుకోవాలి

ప్రజాశక్తి - కడప అర్బన్ : రాష్ట్ర వ్యాప్తంగా తుపాను వల్ల నష్టపోయిన బాధితులను ఆదుకోవాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ జిల్లా కోశాధికారి గోపి కోరారు. గురువారం తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కడప నగరంలో తుపాన్ వల్ల నష్టపోయిన ప్రజలను ఆదుకోవాలని, అధిక వర్షం కురవడంతో దళిత వాడల్లో ఎక్కువ శాతం ఇళ్లకు గోడలు కూలిపోతున్నాయని పేర్కొ న్నారు. కడప నగరం కట్ట కింద దళితవాడ 9/319 డోర్ నంబర్ వద్ద వర్షం కురవడంతో పై స్లాబ్ దెబ్బతిని గోడ పడిపోయిందని తెలిపారు. హ్యూమానిటీ గ్రౌండ్స్ కింద ప్రభుత్వం, అధికారులు దళితవాడలో పర్యటించి వారిని ఆదుకోవాలని, బాధితులకి న్యాయం చేయాలని కోరారు. వర్షం వచ్చినప్పుడు ప్రభుత్వం అధికారుల ద్వారా ప్రజలకు న్యాయం చేయాలని చెప్పారు. వర్షం తాకిడికి దెబ్బతిన్న ఇళ్ల మరమ్మతులకు సహాయం చేయాలని కోరారు.

గంజాయి ముఠాపై కఠిన చర్యలు తీసుకోవాలి : సిఐటియు

ప్రజాశక్తి- కడప అర్బన్ : నెల్లూరు నగరంలో పిఎన్ఎం పెంచలయ్యను అత్యంత కిరాతకంగా చంపిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, మనోహర్, జిల్లా కోశాధికారి లక్ష్మీదేవి ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. నెల్లూరు నగరంలో గంజాయి నిర్మూలనకు కృషిచేసిన పెంచలయ్యను అతి దారుణంగా చంపడం దుర్మార్గమని తెలిపారు. డ్రగ్స్, గంజాయికి అలవాటు చేస్తున్న వారిపై కఠినంగా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. సమాజ శ్రేయస్సు కోసం పనిచేస్తున్న పెంచలయ్యను రౌడీ మూకలతో అతి కిరాతకంగా, కత్తులతో చంపడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. వారిని కఠినంగా శిక్షించాలని పేర్కొన్నారు.

డివిజనల్ అభివృద్ధి అధికారి కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి - బద్వేలు



కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్యే

డిప్యూటీ ముఖ్య మంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ రాష్ట్రం లోని సుమారు 70 కి పైగా డివిజనల్ అభివృద్ధి అధికారి వారి కార్యాలయాలను గురువారం వర్చువల్‌గా ప్రారం భించారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా మాజీ శాసనసభ సభ్యురాలు విజయమ్మ చేతుల మీదుగా బద్వేలు డివిజనల్ అభివృద్ధి అధికారి వారి కార్యాలయం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ గ్రామీణ ప్రజలకు మండల స్థాయిలో పరిష్కరించలేని సమస్యలను డివిజనల్ స్థాయిలో పరిష్కారాన్ని పొందడానికి కార్యాలయం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. పంచాయతీరాజ్ శాఖలో ఇదొక ప్రతిష్టాత్మక అడుగు అని, సంస్కరణ తీసుకొచ్చిన మంత్రికి, పంచాయతీరాజ్ ప్రిన్సిపల్ సెక్రెటరీ, కమిషనర్‌కు జిల్లా నీటి నిర్వహణ సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ ఆదిశేషా రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బద్వేలు డివిజనల్ అభివృద్ధి అధికారి వివి శేషయ్య, అడిషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ మైథిలీ, బద్వేలు మండల అభివృద్ధి అధికారి డి మల్లేశ్వరి బద్వేలు డివిజన్‌లోని మండల అభివృద్ధి అధికారులు డిప్యూటీ మండల అభివృద్ధి అధికారులు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

రాజంపేటను జిల్లా కేంద్రం చేయాలి : జెఎసి

ప్రజాశక్తి - ఒంటిమిట్ట

అన్నమయ్య జిల్లా కేంద్రంగా రాజంపేటను ప్రకటించాలని జెఎసి నాయకులు డిమాండ్ చేశారు. గురువారం మండలంలో అన్ని పార్టీల నాయకులు, లాయర్లు, విద్యార్థులు కలిసి జెఎసిగా ఏర్పాటయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా రాజంపేట అన్నమయ్య విద్యాసంస్థల కరస్పాండెంట్ మోదుగుల పెంచలయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజంపేట 1915 లోనే రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటైందని పేర్కొన్నారు. రాజంపేట భౌగోళిక, రాజకీయ పరంగా ఎంతో ప్రాచుర్యం పొందిందన్నారు. అన్నమయ్య నడియాడింది రాజంపేటలోనే అన్నారు. ఆయన పేరుపై ఏర్పాటు చేసిన జిల్లాకు రాజంపేటను కేంద్రంగా ఏర్పాటు చేయకపోవడం అన్యాయమని వాపోయారు. తదనంతరం ఒంటిమిట్ట చెరువు ఆయకట్టు సంఘం అధ్యక్షుడు గంగిరెడ్డి మాట్లాడుతూ ఒంటిమిట్ట, సిద్దవటంను యథాతదంగా కడప జిల్లాలో ఉంచాలని కోరారు. పెద్ద చెరువు ఆయకట్టు వైస్ చైర్మన్ కట్టా యానాదయ్య, సీనియర్ న్యాయవాది రామదాసు ఆధ్వర్యంలో శనివారం నిర్వహించబోయే రిలే నిరాహార దీక్షలకు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో రఘురామిరెడ్డి, వెంకటేశు, కట్టా హరి, వెకటేసు, గంగిరెడ్డి, కార్యకర్తలు, పెద్ద ఎత్తున జెఎసి నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు దుస్తుల పంపిణీ

ప్రజాశక్తి - కలసపాడు :



దుస్తులు అందజేస్తున్న కరస్పాండెంట్, ప్రిన్సిపల్

స్థానిక సెయింట్ ఆంటోనీ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో ఫౌండేషన్ ఫర్ చిల్డ్రన్ ఇన్ నీడ్ సంస్థ వ్యవస్థాపకులైన డాక్టర్ గీత, థామస్ రెడ్డి సహాయ సహకారాలతో విద్యార్థులకు క్రిస్మస్ పండగ సందర్భంగా దుస్తులు, దుప్పట్లు, పుస్తకాలను పాఠశాల కరస్పాండెంట్ చిత్తా, రాజశేఖర్ రెడ్డి ప్రిన్సిపల్ చిత్తా, ప్రభావతి గురువారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్పొరేట్ స్థాయిలో విద్యార్థులకు విద్యనందించాలని సంకల్ప ంతో, పాఠశాల ఏర్పాటు చేశామన్నారు. తల్లిదండ్రులు లేని విద్యార్థులను గుర్తించి వారి భవిష్యత్తుకు పునాదులు వేశామన్నారు. అవకాశాన్ని విద్యార్థులు సద్విని యోగం చేసుకొని తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. కార్యక్రమంలో స్పాన్సర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

జ్యోతి క్షేత్రంలో నిత్య అన్నదానం

ప్రజాశక్తి- కాశి నాయన



అన్నం వడ్డిస్తున్న దాతలు

మండల పరిధిలోని జ్యోతి క్షేత్రంలో కాశిరెడ్డినాయన 30వ ఆరాధన సందర్భంగా గురువారం అన్నదానం చేశారు. జ్యోతి క్షేత్రం ఉత్సవాలకు రాయలసీమ, ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు వేలాది సంఖ్యలో తరలివచ్చారు. ఆలయ కమిటీ వారు వచ్చిన యాత్రికులకు అన్ని ఏర్పాట్లు చేశారు. మండల ఎస్ఐ యోగేంద్ర పూర్తి బందోబస్తు నిర్వహించారు. ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. వైద్యులు డాక్టర్ ప్రశాంతి ఆధ్వర్యంలో సిబ్బందితో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. జ్యోతి క్షేత్రం కమిటీ సభ్యులు చెన్నారెడ్డి రమణారెడ్డి వారి ఆధ్వర్యంలో అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశారు.



భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ, జడ్‌పిటిసి, అధికారులు

సేవలు వేగవంతంగా అందించాలి

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

ప్రజలకు వేగవంతమైన సేవలు అందించాలని శాసనమండలి సభ్యుడు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి సూచించారు. పట్టణంలో పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ డివిజనల్ అధికారి కార్యాలయాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ వ్యవస్థలను మరింత బలపరచడం, వేగవంతమైన సేవలు అందించడం, అభివృద్ధి కార్యక్రమాల పర్యవేక్షణను మరింత సమర్థవంతం చేయడంలో ఈ కార్యాలయం కీలకపాత్ర పోషించనుందన్నారు. కార్యక్రమంలో ఆర్‌డిఓ చిన్నయ్య, జడ్‌పిటిసి మారెడ్డి లత, రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ వంగల శశిభూషణ్ రెడ్డి, పంచాయతీరాజ్ అధికారులు పాల్గొన్నారు.

పిల్లలకు నాణ్యమైన ఆహారం అందించాలి

పిల్లలకు నాణ్యమైన ఆహారం అందించాలని శాసనమండలి సభ్యుడు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ఆదేశించారు. గురువారం పట్టణంలోని అంబేద్కర్ పేట, భారతి వీధిలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. చిన్నారులకు అందించాల్సిన ఆహారం, సేవలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని, అవకతవకలు జరగకూడదని పూర్తి బాధ్యతతో కేంద్రాన్ని నిర్వహించాలని నిర్వాహకులకు సూచించారు.



ఆలయంలో ఎమ్మెల్యే 'పుట్టా', నాయకులు

పత్తూరులో అన్నదానం

ప్రజాశక్తి - ఖాజీపేట

మండలంలోని పత్తూరు కాశినాయన స్వామి 29వ ఆరాధనోత్సవ కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో నిర్వహించిన పలు కార్యక్రమాలకు మండలం నుంచే కాక పరిసర ప్రాంతాల నుంచి భక్తులు అధికంగా విచ్చేశారు. పెద్ద ఎత్తున కోలాటం, చెక్కభజన వంటి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం నుంచి అన్న ప్రసాద వితరణ చేశారు. మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక టిడిపి నాయకులు పుల్లయ్య నాయుడు, రామానాయుడు, రామసుబ్బ నాయుడు, గంగి నాయుడు, జానకిరామ్, కూనపారపల్లె సుబ్బిరెడ్డి ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ప్రజలకు అందుబాటులో ఉండాలి

ప్రజాశక్తి - జమ్మలమడుగు

డివిజనల్ అభివృద్ధి కార్యాలయంలో అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి పనులు, సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి భూపేష్‌రెడ్డి సూచించారు. గురువారం భూపేష్‌రెడ్డి సుదీర్ఘంగా పర్యటన చేశారు. ముందుగా జమ్మలమడుగు మున్సిపాలిటీ పరిధిలోని ఎంపిడిఓ కార్యాలయం దగ్గర డివిజనల్ డెవలప్‌మెంట్ ఆఫీస్ కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం గూడెంచెరువు రాజీవ్ కాలనీలో శ్రీసీతా రామాంజనేయస్వామి దేవాలయ ప్రథమ వార్షికోత్సవానికి వెళ్లారు. అనంతరం నర్సోజీ కొట్టాలలోని కట్టకింద మారెమ్మ గుడి వద్ద ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం పార్టీ కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించారు. కార్యక్రమంలో డిపిసి రాజ్యలక్ష్మి, ఎవిడి రామలింగేశ్వర్‌రెడ్డి, డిఎల్‌పిఓ నూర్జహాన్, డివిజనల్ స్థాయిలోని ఎంపిడిఓలు, ఏపిఓలు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ నాగేశ్వర్‌రెడ్డి, వైస్ చైర్మన్ మల్లికార్జున, జిల్లా అధికార ప్రతినిధి శ్రీనివాసులు, చిన్నకొమెర్ల రామాంజనేయులురెడ్డి, అంబవరం రామయ్య, సుధీర్‌కుమార్ రెడ్డి, విశ్వనాథ్‌రెడ్డి, గ్రామ, ప్రజలు, కార్యకర్తలు, పాల్గొన్నారు.



వేరుశనగ కాయలు పంపిణీ చేస్తున్న మహేశ్వర్ రెడ్డి, అధికారులు

ఉచితంగా వేరుశనగ కాయలు పంపిణీ

ప్రజాశక్తి - చక్రాయపేట

రాష్ట్ర ప్రభుత్వం వెనుకబడిన గిరిజన రైతులకు ఉచితంగా సిరుసంచి వేరుశనగ కాయలు పంపిణీ చేసినట్లు పులివెందుల వ్యవసాయ సహాయ సంచాలకులు ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని కుప్పం తండా, ఎర్రగుడి గ్రామం బిఎన్ తండా, గరుగు తండా, కల్లూరుపల్లె తండాలో వ్యవసాయ అధికారి చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఉచితంగా కాయలు పంపిణీ చేశారు. రైతు ఉత్పత్తిదారుల సంఘం (ఎఫ్‌పిఓ)ఆధ్వర్యంలో గిరిజన రైతులను గుర్తించారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు తాళ్లపల్లి మహేశ్వర్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు ఎద్దుల చంద్ర, గిరిజన రైతులు పాల్గొన్నారు.

ఆర్‌సిడిఎస్ అధ్యక్షులుగా 'మాచిరెడ్డి'

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

పులివెందుల పట్టణానికి చెందిన మాచిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిని రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ (ఆర్‌సిడిఎస్) పులివెందుల నియోజకవర్గ



అధ్యక్షులుగా జాతీయ అధ్యక్షులు యర్రపురెడ్డి సురేంద్ర రెడ్డి గురువారం నియ మించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కంచెర్ల వెంకట సర్వోత్త మరెడ్డి, జాతీయ కన్వీనర్ వల్లపురెడ్డి వెంగళరెడ్డి, వైఎస్ఆర్ కడప జిల్లా అధ్య క్షులు బోరెడ్డి వరదారెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు అభినందనలు తెలిపారు. నియో జకవర్గంలో రెడ్డి కుటుంబానికి ఏ ఇబ్బంది వచ్చినా తన వంతు సహాయ, సహ కారం ఉంటుందన్నారు. రెడ్లందరినీ ఐక్యతగా ఉంచేందుకు నిరంతరం కృషి చేస్తానన్నారు. సమాజంకోసం పనిచేయడం తన కర్తవ్యంగా ఆయన పేర్కొన్నారు.

రోగులకు పండ్లు, బ్రెడ్డు పంపిణీ

ప్రజాశక్తి - వేంపల్లె

వైసిపి మండల కన్వీనర్ చంద్ర ఓబుల్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా గురువారం వేంపల్లె ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్డు ఆ పార్టీ నేతలు పంపిణీ చేశారు. వైసిపి మండల కార్యదర్శి కమతం రాజా, వార్డు మెంబర్ ముత్యాల ఆంజి, గణేష్ ఆధ్వర్యంలో చేపట్టారు. అనాథ వృద్ధాశ్రమాల్లో అన్నదానం చేశారు. కార్యక్రమంలో షాదీఖానా కమిటీ మాజి ఛైర్మెన్ షేక్షావలి, మాజీ దేవస్థానం ఛైర్మన్ కుర్రాకుల వెంకటేశు, ఉత్తమారెడ్డి, రాజగోపాల్ రెడ్డి, పాములూరు రమేష్ పాల్గొన్నారు.

నేలకొరిగిన వరి.. రైతు ఆశలు ఆవిరి

ప్రజాశక్తి - ఖాజీపేట

ప్రకృతి వైపరీత్యాలు రైతులను వెంటాడుతున్నాయి. వరుసగా వస్తున్న తుపాన్ల వల్ల అన్ని రకాల పంటలకు ఎనలేని నష్టం జరిగింది. మైదుకూరు నియోజకవర్గంలో అత్యధికంగా రైతులు వరి పంటను సాగు చేస్తుంటారు. వరి పంట చేతికొచ్చే సమయానికి తుపాన్ల ప్రభావంతో పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. రెండు నెలల క్రితం వర్షాలతో ఉల్లి పంటకు తీవ్రంగా నష్టం సంభవించగా, ప్రస్తుతం వరి పంట కూడా దెబ్బతింది. మండలంలో దాదాపు పదివేల ఎకరాల్లో వరి పంటను సాగు చేశారు. కొమ్మలూరు, త్రిపురవరం, కుమ్మరాంపల్లి, రావులపల్లె, భూమాయపల్లె ప్రాంతం వైపు వరి పంటకు తీవ్రంగా నష్టం సంభవించింది. చాలా గ్రామాల్లో వరి పంట వర్షానికి నేలకొరిగింది. తమను ప్రభుత్వం ఆదుకోవాలని వరి రైతులు వేడుకుంటున్నారు.



రావులపల్లె సమీపంలో నేలకొరిగిన వరి పంట

విద్యుత్ స్తంభాలను తొలగించాలి

సమావేశానికి గైర్హాజరైన అధికారులకు మెమోలివ్వాలి : ఎంపిటిసిలు



సభ్యులకు వివరాలు వెల్లడిస్తున్న ఇఒ నాగభూషణంరెడ్డి

ప్రజాశక్తి - వేంపల్లె

స్థానిక కడప-పులివెందుల రహదారిలో రోడ్లపై ఉన్న కరెంటు స్తం భాలను తొలగించి, ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలని ఎంపిటిసిలు భారతి, మణిగోపాల్ రెడ్డి, పద్మా జయలక్ష్మి దేవి కోరారు. వైఎస్ఆర్ సభా భవనంలో గురువారం ఎంపిపి లక్ష్మి గాయత్రి ఆధ్వర్యంలో మండల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా శాఖల పని తీరుపై ప్రజాప్రతినిధిలు చర్చించారు. రోడ్డు భవనాల శాఖ పరిధిలో ఉన్న గుంతల రోడ్డుకు ప్యాచింగ్ కింద కంకర వేసి వాహన దారులకు ఇబ్బం దులు లేకుండా చేస్తున్నట్లు ఎఇ మనోహర్‌రెడ్డి తెలిపారు. పులివెందుల రోడ్డులోని ఐటిఐ వద్ద రోడ్డును జాయింట్ చేయకుండా ఎందుకు వదలి వేశారని వైస్ ఎంపిపి మెహతాబ్ అడిగారు. రోడ్డు వేసేందుకు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఉండడంతో ఇబ్బందిగా ఉం దన్నారు. వాటిని తొలగించాలని ఇదివరకు విద్యుత్ అధికారులను కూడా చెప్పినట్లు ఎఇ మనోహర్‌రెడ్డి తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో కూడా ఆధార్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఎంపిటిసి కటిక చంద్రశేఖర్ కోరారు. సమావేశానికి రాని అధికారులకు మెమో ఇవ్వాలని ఎంపిటిసిలు డిమాండ్ చేశారు. సబ్ రిజిస్టర్ కార్యాలయం వద్ద రోడ్డు దెబ్బతిందని ఎంపిటిసిలు సభ దృష్టికి తెచ్చారు. దీనిపై పిఆర్ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినట్లు జడ్పిటీసీ రవికుమార్‌రెడ్డి చెప్పారు. డిగ్రీ కళాశాల వద్ద పోలీసులను పెట్టి పోకిరిలు లేకుండా చేస్తామని ఎస్ఐ తిరుపాల్ నాయక్ హామీ ఇచ్చారు. మూడు సమావేశాల నుండి పోకిరీలపై అధికారుల దృష్టికి తెచ్చిన సమస్య పరిష్కారం కావడం లేదని ఎంపిటిసి పద్మా జయలక్ష్మి అవేదన వ్యక్తం చేశారు. పిరమిడ్ నగర్‌లో ఉన్న అంగన్వాడీ కేంద్రం వద్ద వర్షపు నీరు నిలుస్తుండడంతో చిన్నారులు ఇబ్బందులు పడుతున్నట్లు ఎంపిటిసిలు తెలుపగా.. మండల గ్రాంట్ కింద గ్రావెల్ పనులు చేయించాలని ఎంపిడిఓను జడ్పిటీసీ ఆదేశించారు. గవి మల్లేశ్వర స్వామి ఆలయం సమీపంలో పంచాయతీకి సంబంధించిన 2.62 సెంట్లు స్థలం ఆక్రమణకు గురైనట్లు పంచాయతీ కార్యదర్శి నాగభూషణం రెడ్డి సభ దృష్టికి తెచ్చారు. ఈ పంచాయతీ స్థలాన్ని తీసుకొంటే ఇక్కడ సోలర్ ప్రాజెక్టు ఏర్పాటుకు అనుకూలంగా ఉంటుందని వివరించారు. కార్యక్రమంలో వెలుగు ఎపిఎం వెంకటేశ్వర్లు, ఎంఇఓ వెంకటరామిరెడ్డి, ఎంపిటిసి రహంతుల్లా ఖాన్, వైస్ ఎంపిపి మెహతాబ్, ఎంపిడిఓ కుళాయమ్మ, వ్యవసాయ శాఖ ఎఓ శివశంకర్ రెడ్డి, సర్పంచులు వెంకట బయపు రెడ్డి, మధు ప్రభాకర్ రెడ్డి, ఐసిడిఎస్ సిడిపిఓ సునీత, సూపర్‌వైజన్ స్వర్ణలత, పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన పథకంపై పీడీ అసంతృప్తి

ప్రజాశక్తి - చక్రాయపేట

మధ్యాహ్న భోజన పథకం ప్రభుత్వ పాఠశాలల్లో మంచి ఆహారాన్ని అందించాలని ప్రభుత్వం అన్ని విధాలా ప్రయత్నిస్తున్నా.. ఆ పథకం దుర్వినియోగం అవుతోందని డిఆర్‌డిఎ పీడీ రాజ్యలక్ష్మి పేర్కొన్నారు. చక్రాయపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం స్మార్ట్ కిచెన్ పరిశీలించడానికి వచ్చిన సందర్భంగా రాజ్యలక్ష్మి మధ్యాహ్న భోజన పథక అమలును పరిశీలించారు. భోజనం సరిగా లేకపోవడంతో ఆమె అసంతృప్తి వ్యక్తం చేసినట్లు ఎంఇఓ-2 ఎం రవికిరణ్ తెలిపారు. వంట చేసేవారిపై మండిపడ్డారని తెలిపారు. ఈనెల బిల్లు నిలిపేయండని చెప్పినప్పటికీ, మరో సారి అవకాశం ఇచ్చి చూస్తామని ఆమె అన్నట్లు రవికిరణ్ తెలిపారు. కోడిగుడ్డు సైజు కూడా చిన్నదిగా ఉందన్నారు. ఇలాంటి నాసిరకం గుడ్లను పంపిణీ చేయడం ఏమిటని ప్రశ్నించారు. అనంతరం ఆ పాఠశాలలో స్మార్ట్ కిచెన్ పనులను పరిశీలించారు. నాణ్యతగా పనులు చేయాలని కాంట్రాక్టర్లకు సూచించారు. కార్యక్రమంలో ఎపిఎం ఎస్తేరు రాణి, ప్రధానోపాధ్యాయుడు నాగేంద్ర, సీసీలు కరుణాకర్, మహేష్ , రాజన్న పాల్గొన్నారు.



మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న డిఆర్‌డిఎ పీడీ రాజ్యలక్ష్మి



కమిషనర్‌కు వినతిపత్రమిస్తున్న సిఐటియు నేతలు, కార్మికులు

మున్సిపల్ కార్మికులకు జీతాలు పెంచాలి

ప్రజాశక్తి - జమ్మలమడుగు

మున్సిపల్ కార్మికులకు 12వ పీఆర్సీ ప్రకారం జీతాలు పెంచాలని సిఐటియు పట్టణ కార్యదర్శి దాసరి విజయ్ డిమాండ్ చేశారు. ఆ మేరకు గురువారం మున్సిపల్ కమిషనర్ వెంకటరామిరెడ్డికి విజయ్, మున్సిపల్ యూనియన్ కార్యదర్శి ఎస్.శేఖర్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత జులైలో రాష్ట్ర వ్యాప్తంగా ఇంజినీరింగ్ కార్మికులు 10 రోజులు పారిశుధ్య కార్మికులు ఏడు రోజులు సమ్మె చేశారన్నారు. ఈ సమ్మె కాలపు జీతం చెల్లించేందుకు ముఖ్యమంత్రి అంగీకరించారని, ఇందుకు సంబంధించిన జీవోను విడుదల చేస్తామని చెప్పారన్నారు. కానీ ఇప్పటివరకు జీఓ ఇవ్వలేదన్నారు. కార్మికుల పలు సమస్యల పరిష్కారం కోరుతూ వినతిపత్రమిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ ట్రెజరర్ శివ, కమిటీ సభ్యుడు రవి, కార్మికులు పాల్గొన్నారు.

పులివెందులకు ఇద్దరు కొత్త ఎస్ఐలు

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

పులివెందుల పట్టణానికి ఇద్దరు ఎస్ఐలు నియమితులయ్యారు. ట్రాఫిక్ ఎస్ఐగా విష్ణు నారాయణ, పులివెందుల పోలీస్‌స్టేషన్ అర్బన్ ఎస్ఐగా తిమోతి బాధ్యతలు చేపట్టనున్నారు. సాధారణ బదిలీలో భాగంగా కర్నూల్ రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్ ఉత్తర్వులు జారీ చేశారు. పులివెందుల అర్బన్ ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న విష్ణు నారాయణను పులివెందుల ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌కు బదిలీ చేశారు. పులివెందుల అర్బన్ పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ట్రైనింగ్ ఎస్ఐ సుభహాన్‌ను కలసపాడు ఎస్ఐగా బదిలీ చేశారు. ఆయన స్థానంలో కలసపాడులో పనిచేస్తున్న ఎస్ఐ తిమోతి పులివెందుల అర్బన్ ఎస్ఐగా బాధ్యతలు చేపట్టనున్నారు.

ఎన్ఎస్ఎస్ ద్వారా ప్రేరణాత్మక సందేశాలు

ప్రజాశక్తి - చక్రాయపేట

ఎన్ఎస్ఎస్ ద్వారా ప్రేరణాత్మక సందేశాలు అందించినట్లు ప్రొగ్రాం అధికారి కోటేశ్వరి తెలిపారు. మారెళ్ళ మడక పంచాయతీ గండి క్షేత్రంలో యూనిట్-4 నిర్వహిస్తున్న 7 రోజుల ప్రత్యేక శిబిరం ఆరవరోజు కార్యక్రమాలు గండి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించారు. పాఠశాల విద్యార్థులకు డ్రాయింగ్, ఆటలు కార్యక్రమాలు నిర్వహించారు. గుడ్‌టచ్-బ్యాడ్‌టచ్, ప్రేరణాత్మక సందేశాలుపై అవగాహన మాటలు పంచుకున్నారు. కార్యక్రమాలను పాఠశాల ప్రిన్సిపల్ సురేంద్రబాబు, గండి ఆలయ అధికారులు, పాఠశాల సిబ్బంది, గ్రామ పెద్దలు అభినందించారు.

బాల్య వివాహ రహిత భారత్ కోసం కృషి చేయాలి

ప్రజాశక్తి - చాపాడు

బాల్య వివాహ రహిత భారత్ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని హెచ్ఇఆర్‌డిఎస్ ప్రెసిడెంట్ కృష్ణయ్య యాదవ్ తెలిపారు. వివాహ్ ముక్త్ భారత్ మొదటి వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం ఆయన మాట్లాడారు. బాల్యవివాహాలను అంతం చేయడానికి ప్రభుత్వంతో కలసి 100 రోజుల పాటు ప్రణాళికలు వేసుకొని పని చేస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరూ బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేయాలన్నారు. బాల్య వివాహాలు నిర్వహించడం వలన పుట్టబోయే బిడ్డలకు కూడా ఇబ్బందులు ఎదురవుతాయని ఆయన వివరించారు.

వీధి కుక్కల నివారణ కమిటీదే బాధ్యత

ప్రజాశక్తి - జమ్మలమడుగు

మున్సిపాలిటీ పరిధిలోని వీధి కుక్కల నివారణ కమిటీదే బాధ్యత అని కమిషనర్ కె.వెంకట రామిరెడ్డి తెలిపారు. స్థానిక మున్సిపాలిటీ సభా భావనంలో గురువారం ఆయన వీధి కుక్కల నివారణపై అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు. వీధి కుక్కల నివారణ సందర్భంగా ఆయన అధికారులతో కమిటీ ఏర్పాటు చేశారు. కమిటీ వీధి కుక్కల నియంత్రణకు తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఆవులు, గేదెలు రోడ్ల పైకి రాకుండా సంబంధిత యాజమానులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, మండల విద్యాశాఖ అధికారులు, పట్టణంలోని అన్ని ఆసుపత్రుల సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

క్వాంటం కంప్యూటర్‌ను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - వేంపల్లె

క్వాంటం కంప్యూటర్‌ను విద్యార్థులు, అధ్యాపకులు సద్వినియోగం చేసుకోవాలని ఇడుపులపాయ ఆర్కేవ్యాలీ ట్రిపుల్‌ఐటి డైరెక్టర్ ఏవీఎస్ కుమారస్వామి గుప్తా పేర్కొన్నారు. క్యాంపస్‌లో రెండవ రోజు గురువారం క్వాంటం కంప్యూటర్ వర్క్‌షాప్‌ను కొనసాగించారు. క్వాంటం కార్యక్రమంలో భాగంగా ఐబిఎం నుండి వచ్చిన ఎక్స్‌పర్ట్స్ డాక్టర్ జ్ఞాన్‌యల్లా వివిధ అంశాలపై విద్యార్థులకు, అధ్యాపకులకు శిక్షణ ఇచ్చారు. శుక్రవారం జరిగే క్వాంటం కంప్యూటర్ శిక్షణలో సి-డిఎసి స్పెషలిస్ట్ అభిజిత్ తేజ్ (బాసర ట్రిపుల్‌ఐటి పూర్వ విద్యార్థి) వివిధ అంశాలపై శిక్షణ ఇస్తారని తెలిపారు. కార్యక్రమంలో పరిపాలన అధికారి రవికుమార్, ఆర్గనైజర్లు డాక్టర్ రత్నకుమారి, డాక్టర్ కోటేశ్వరి, భాస్కరయ్య, కార్తీక్ కుమార్ రెడ్డి, పవన్ కుమార్, సీఈఓ డాక్టర్ అరుణ్‌కుమార్ రెడ్డి, 200 మందికిపైగా విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

పబ్లిక్ పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలి

ప్రజాశక్తి - వేంపల్లె

పదోతరగతి పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులు మంచి మార్కులు సాధించాలని యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి చెరుకూరు శ్రీనివాసులు పేర్కొన్నారు. పాములూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యా ర్థులకు గురువారం యుటిఎఫ్ మండల ట్రెజరర్ టివి రమణ, చెరుకూరు శ్రీనివాసులు సహకారంతో స్టడీ మెటీరియల్ పం పిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యుటిఎఫ్ గత 25 ఏళ్లుగా అనుభ వజ్ఞులైన మేధావుల చేత ఎస్ఎస్‌సి స్టడీ మెటీరియల్ తయా రు చేసి గ్రామీణ ప్రాంతాల పేద విద్యార్థులు అత్య ధిక మార్కులు సాధించడానికి కృషి చేస్తోందన్నారు. కార్య క్రమంలో యుటిఎఫ్ మండల నాయ కులు సలా వుల్లా, ఉపాధ్యాయులు గుప్తా, దస్తగిరి, శ్రీనివాసులు పాల్గొన్నారు.



స్టడీ మెటీరియల్ అందజేస్తున్న చెరుకూరు శ్రీనివాసులు

ఫసల్ బీమా యోజన పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - వేముల

వేముల వ్యవసాయ కార్యాలయంలో గురువారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అమలు చేస్తున్న ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పోస్టర్‌ను ఎఒ జిపి ఓబులేస్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాలతో నష్టపోయిన రైతులకు బీమా వస్తుందన్నారు. ఎంపిక చేసిన పంటలకు నిర్ణీత గడువులో ప్రీమియం చెల్లించి, నమోదు చేసుకోవచ్చన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకవాలని ఎఒ కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.



రికార్డులను తనిఖీ చేస్తున్న డిఎస్‌పి రాజేంద్రప్రసాద్

సమస్యాత్మక కేసులను త్వరగా పరిష్కరించాలి

ప్రజాశక్తి - చాపాడు

సమస్యాత్మక కేసులను త్వరగా పరిష్కరించాలని డిఎస్‌పి జి.రాజేంద్రప్రసాద్ తెలిపారు. చాపాడు పోలీస్‌స్టేషన్‌ను గురువారం అకస్మాత్తుగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన రికార్డులను పరిశీలించారు. పరిష్కారం కానీ కేసులు, రికార్డులు, స్టేషన్ పరిసరాలు తనిఖీ చేశారు. అనంతరం సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ప్రజల సమస్యలను స్నేహపూర్వకంగా పరిష్కరించాలని సూచించారు. మహిళలకు తరచూ అవగాహన కల్పించాలన్నారు. సిబ్బంది పనితీరును ప్రశంసించారు. కార్యక్రమంలో మైదుకూరు రూరల్ సీఐ శివశంకర్, ఎస్ఐ చిన్న పెద్దయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

విజయభాస్కర్‌పై దాడి హేయం

- వైసిపి రాష్ట్ర బిసి సెల్ జాయింట్ సెక్రటరీ బ్రహ్మయ్య

ప్రజాశక్తి - చాపాడు(మైదుకూరు)



అన్నమయ్య జిల్లా రాయచోటి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్, బిసి విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్‌పై దాడి హేయం, దుర దృష్టకరమని వైసిపి బిసి సెల్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ చింతకుంట బ్రహ్మ య్య యాదవ్ ఖండించారు. గురువారం ఆయన మాట్లాడుతూ విజయభాస్కర్ ఇంటిపై మంత్రి రాంప్రసాద్ రెడ్డి అనుచరులు పట్టపగలు ఇనుప రాడ్లతో దాడి జరపడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమన్నారు. దాడులు చేయడం సిగ్గు చేటన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి గురించి మంత్రి రాంప్రసాద్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ విజయభాస్కర్ మీడియా నోట్ విడుదల చేస్తే దానికి ప్రతీకారంగా దాడి చేయటం ఏమిటన్నారు. గుంపులుగా వెళ్లి ఆయన ఇంటిపై దాడి చేయడం అత్యంత అమానుషమన్నారు. ఈ దాడిలో ఆయనకు తీవ్ర గాయాలు కావడం బాధాకరమన్నారు. ఆసుపత్రిలో ఉన్న విజయభాస్కర్‌కు పార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తూ, నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు, ప్రభుత్వ అధికారులను డిమాండ్ చేశారు.

జమ్మలమడుగు : బిసి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి విజయభాస్కర్‌పై కూటమి నేతలు దాడి చేయడం హేయమైన చర్య అని వైసిపి రాష్ట్ర బిసి సెల్ కార్యదర్శి గౌతమబోయిన గురుమూర్తి యాదవ్ ఖండించారు. గురువారం ఆయన మాట్లాడుతూ వైసిపి కార్యకర్తలను టార్గెట్‌గా చేసుకొని రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలుచేస్తున్న కూటమి ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయన్నారు. దారుణంగా హింసకు దిగడం చాలా బాధాకరమన్నారు. ఇందుకు ప్రతిఫలం అనుభవించక తప్పదని, పోలీస్ యంత్రాంగం చర్యలు తీసుకొని నిందితులను కఠినంగా శిక్షించాలని ఆయన కోరారు.

పుష్పగిరిలో దుగ్గిరెడ్డి వంశీయులు గాలి గోపురాన్ని పునరుద్ధరించిన ఆనవాళ్లు

ప్రజాశక్తి - ఖాజీపేట

మండలంలోని సుంకేసుల గ్రామానికి చెందిన దుగ్గిరెడ్డి వెంకటరెడ్డి 1886లో దక్షిణ కాశీగా ప్రసిద్ధినొందిన పుష్పగిరి మహాక్షేత్రంలో శిథిలమైన గాలిగోపురాన్ని పునరుద్ధరణ చేసినట్టుగా ఆలయ ముఖద్వారం వద్దనున్న శిలాశాసనం వల్ల తెలుస్తోందని వైఎస్ఆర్ జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం పూర్వసభ్యులు డాక్టర్ తవ్వా వెంకటయ్య, మూల మల్లికార్జునరెడ్డి, దుగ్గిరెడ్డి వంశస్థులు మురళీమోహన్‌రెడ్డి ఆ శాసనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మల్లికార్జునరెడ్డి మాట్లాడుతూ ఈ శాసనంలో ఖాజీపేట మండలం సుంకేసుల వాస్తవ్యులు దుగ్గిరెడ్డి చిన్న వెంకటరెడ్డి పుత్రుడు నాగిరెడ్డి వీరి భార్య వరదమాంబ కుమారుడు వెంకటరెడ్డి శ్రీచెన్నకేశవ స్వామి ఆలయ గోపురాన్ని నిర్మించి భూదానాలు చేసినట్లుగా ఉందన్నారు. 1870 నుండి 1904 వరకు ఖాజీపేట సుంకేసుల గ్రామ పెద్దగా దుగ్గిరెడ్డి వెంకటరెడ్డి ఉండేవారని, ఖాజీపేట-కమలాపురం రహదారి నిర్మించడంలో ఆయన చేసిన కృషికి అప్పటి ప్రభుత్వం కడియాన్ని బహుకరించిందన్నారు. అప్పట్లోనే టీకాలు ప్రోత్సాహించినందుకుగాను వెండి ఉంగరం ఇచ్చారని, ఆయన ప్రజలకు చేసిన సేవలను గుర్తించి అప్పటి వైస్రాయి ప్రత్యేక ప్రశంసాపత్రాన్ని అందజేసినట్టు కడప జిల్లా గెజిట్‌లో ఉందన్నారు. డాక్టర్ తవ్వా వెంకటయ్య మాట్లాడుతూ వెంకటరెడ్డి గాలిగోపురం కట్టే సమయంలో ఇటుకలు కాల్చుడానికి అవసరమైన కలపను ఎక్కడైనా తీసుకునే అవకాశం ఆనాటి బ్రిటిష్ ప్రభుత్వం కల్పించిందన్నారు. దుగ్గిరెడ్డి వంశస్థుడు మురళీమోహన్‌రెడ్డి మాట్లాడుతూ తమ పూర్వీకులైన వెంకటరెడ్డి ఆలయ గోపురం కట్టించినందుకు గుర్తుగా గాలిగోపురం మండపంలో ద్వార దర్శనమని, బ్రహ్మోత్సవాల్లో గరుడ వాహన సేవ రోజున చెన్నకేశవస్వామి వారిని ఆ మండపంలో ఉంచి తమ వంశం వారిని మర్యాద చేసే సంప్రదాయం ఇప్పటికీ కొనసాగుతుందన్నారు.

రాష్ట్ర స్థాయి రగ్బీలో 'శ్రీవివేకానంద' విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - సింహాద్రిపురం

రాష్ట్రస్థాయిలో రగ్బీ ఎస్‌జిఎఫ్ అండర్-14 బాలబాలికల విభాగంలో తమ విద్యార్థులు కాంస్య పతకంతో మూడవ స్థానంలో నిలిచిందని శ్రీవివేకానంద హైస్కూల్ కరస్పాండెంట్ ఖాదరవల్లి తెలిపారు. స్థానిక పాఠశాలలో ప్రతిభ చూ పిన విద్యార్థులను గురువారం ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఖాదర్‌వలి మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థులు జితేంద్ర , హుస్సేన్‌బాషా, ఆబీబుర్ రెహమాన్, అతికుల్ రెహమాన్ రగ్బీ ఎస్‌జిఎఫ్ అండర్-14 బాలబాలికల విభాగంలో రాష్ట్రస్థాయిలో మూడో స్థానంలో నిలి చారన్నారు. వీరిలో హబీబుర్ రెహమాన్ జాతీయ స్థాయికి ఎంపికైందన్నారు. ఈ నెలలో ఒరిస్సా రాష్ట్రం భువనేశ్వర్‌లో జరిగే జాతీయస్థాయి పోటీలో ఆంధ్రప్రదేశ్ జట్టు తరపున ఈ విద్యార్థి పాల్గొననున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డైరెక్టర్ జాఫర్ వలి, ఫిజికల్ డైరెక్టర్ త్రిలోకనాథ్ రెడ్డి పాల్గొన్నారు.



విద్యార్థులను అభినందిస్తున్న కరస్పాండెంట్ ఖాదర్ వలి